


వివరాలు మెయిన్‌లో

మతోన్మాదం తప్ప బిజెపికి ప్రజా సమస్యలు పట్టవు

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శుక్రవారం | 30 మే , 2025 | పేజీలు : 06

# దేవరకొండకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ స్కూల్

### అత్యాధునిక వసతులతో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏర్పాటు

### 25 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణానికి రూ. 200కోట్లు మంజూరు

### సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టిలకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే బాలునాయక్



**ప్రజాపక్షం/దేవరకొండ:** భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సబ్బండ వర్గాల విద్యార్థుల సంక్షేమం కోసం విద్యా వ్యవస్థలో నూతన ఉరవడులు అందించేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం శుభ పరిణామం అని దేవరకొండ ఎంఎల్‌ఎ నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం దేవరకొండలోని ఎంఎల్‌ఎ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఎల్‌ఎ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 105 నియోజకవర్గ కేంద్రాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ స్కూలను నెలకొల్పుతున్నట్లు అందులో మొదటి దశలో 55 నియోజకవర్గాల్లో రెండవ దశలో 20 స్కూళ్లను ఏర్పాటు చేస్తుండగా దేవరకొండకు అవకాశం కల్పించి నియోజకవర్గ విద్యా అభివృద్ధికి ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసి రూ. 200 కోట్ల నిధులు మంజూరు చేయడం ఈ ప్రాంత విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయం అని అన్నారు. 25 ఎకరాల్లో దేవరకొండ కొండమల్లేపల్లి మధ్యన కొల్‌ముంతల్‌పహాడ్ సమీపంలో ఏర్పాటు చేయనున్నట్లు, త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభం కానున్నట్లు ఆయన తెలిపారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రైవేట్ కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని వర్గాల విద్యార్థులు చదువుకునే వీలుగా ఈ పాఠశాల నిర్మాణం చెపట్టనున్నట్లు తెలిపారు. నేరేడుగొమ్ము మండలంలో 132/33కేవి నిర్మాణం చేపట్టామని మరో 132/33కేవి సబ్ స్టేషన్లకు నిధులు మంజూరు కావడం జరిగిందని, త్వరలోనే పోలేపల్లి, పొగిళ్ల, చెన్నారంలో సబ్ స్టేషన్లు మంజూరు కావడం జరిగిందని, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కతో పనులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయానికి కరెంటు కష్టాలు లేకుండా సబ్ స్టేషన్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా సస్యశ్యామలం చేస్తామని అన్నారు. ఎదుల నుండి డిండి పనులు ప్రారంభం కానున్నాయని, రాబోయే మూడు సంవత్సరాలలో డిండిని పూర్తి చేస్తామని, ఎస్ఎల్‌బిసి విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు పనులు జరిపే విధానంపై చర్చించి ప్రభుత్వ నిర్ణయం తీసుకొని ఉన్నట్లు తెలిపారు. పెండ్లిపాకల, అంబాభవాని లిఫ్ట్ పూర్తి చేసి సాగునీరు అందిస్తామని, ఏకేబిఆర్ ద్వారా వచ్చే జూలై నాటికి పూర్తి చేసి సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమున, మాజీ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీజెడ్పిటిసి అరుణసురేష్, కృష్ణయ్య, గోవింద్, వెంకటేష్ గౌడ్, వెంకటేశ్వర్లు, రాఘవేందర్‌రావు, రాంసింగ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/అడ్డగూడూరు : మండల పరిధిలో పత్తి విత్తనాలు నాటడం రైతులు మొదలు పెట్టారు. రోహిణీ కార్తె ఆదివారం ప్రారంభం తోనే వర్షం కురిసింది. రైతులు దుక్కులు దున్నుతూ పత్తి విత్తనాలు విత్తుతున్నారు.

## గుట్టకు సరైన రోడ్డు మార్గం లేక ఇక్కట్లు

**ప్రజాపక్షం/చందంపేట :** చందంపేట మండలం దేవరచర్ల మునిస్వామి గుట్టకు వెళ్లే రహదారి సరిగ్గా లేక ప్రతి సంవత్సరం తొలి ఏకాదశి, శివరాత్రి పర్వదినాలలో శివున్ని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి. ప్రతి సంవత్సరం ఏకాదశికి, శివరాత్రికి జిల్లా నుండే కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుండి భారీ సంఖ్యలో భక్తులు వచ్చి ఆ శివయ్యను దర్శించుకుంటున్న నేపథ్యంలో రోడ్డు సరిగ్గా లేక పోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, దేవరకొండ ఎంఎల్‌ఎ నేనావత్ బాలునాయక్ ప్రత్యేక చొరవ తీసుకొని మునిస్వామి గుట్టకు వెళ్లేందుకు రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేసే విధంగా చొరవ చూపాలని భక్తులు వేడుకుంటున్నారు.

# ఇరుకు రోడ్లతో ప్రమాదాలు..

### పట్టించుకోని అధికారులు

### సుభాష్ సర్కిల్ చుట్టూ తిరిగే స్థలం లేక ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** పట్టణంలో రోడ్డు వెడల్పులు చేస్తూ ప్రధాన సర్కిల్ వద్ద అసంపూర్తిగా పనులు వదిలేయడంతో ఆ ప్రాంతాల్లో తిరిగే వాహనాలు,పాదచారులు,చిరు వ్యాపారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్ సమీపంలో గల సుభాష్ సర్కిల్ లో అసంపూర్తిగా రోడ్డు వదిలేయడంతో తరచుగా వాహనాల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అయితే టీవీఎస్ ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పూర్తి వివరాల ప్రకారం నల్లగొండ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పాలడుగు యాదయ్య బస్టాండ్ ఆవరణ నుంచి సుభాష్ విగ్రహం వైపు వస్తుండగా బస్టాండ్ నుండి దిల్ సుఖ్ నగర్ కు బయలుదేరిన ఆర్‌టిసి బస్సు సుభాష్ విగ్రహం దగ్గర వెనుక నుంచి టీవీఎస్ వాహనాన్ని ఢీకొట్టడంతో వాహనదారుడు స్వల్ప గాయాలతో బయటపడగా టీవీఎస్ వాహనం వెనుక భాగం డ్యామేజ్ అయింది. దీంతో ఆర్టీసీ డ్రైవర్ తప్పించుకునేందుకు ప్రయత్నించగా స్థానికులు అడ్డుకొని డ్రైవర్లు కిందికి దించి నిలదీశారు. దీంతో బస్సు డ్రైవర్ నా తప్పు లేదు అతనే బస్సును ఢీకొన్నాడంటూ తప్పించుకునేందుకు ప్రయత్నించగా వాహనదారుడు బస్ కింద పడే పరిస్థితి ఏర్పడిందని తృటిలో పెద్ద ప్రమాదం తప్పిందని వాహనదారునికి నష్టపోయారని చెల్లించి వెళ్లాలని స్థానికులు డిమాండ్ చేయడంతో చేసేది ఏం లేక డ్రైవర్ వాహనాన్ని బాగు చేసుకోమని రూ.700 రూపాయలు ఇచ్చి వెళ్లిపోవడం జరిగింది. ఇలాంటి ప్రమాదాలు రోజు పట్టణంలో ఎక్కడ ఒక్కొక్కడా జరుగుతూనే ఉన్నాయి. అదేవిధంగా ఆ సర్కిల్ వద్ద హైదరాబాద్ వైపు వెళ్లే బస్సులు సర్కుల్ చుట్టూ తిరిగే స్థలం లేక పోవడంతో ఇరుకు రోడ్లతో ఆర్‌టిసి డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా అధికారులు ప్రధాన కూడలిలో సర్కిల్‌ల వద్ద రోడ్లు వెడల్పు చేస్తే ప్రమాదాలను నివారించవచ్చని పలువురు వాహనదారులు కోరుతున్నారు. అదేవిధంగా సుభాష్ విగ్రహం సర్కిల్ నుంచి గొల్లగూడెం వరకు రోడ్డు వెడల్పులో భాగంగా నెలల తరబడి పనులు కొనసాగుతున్నడంతో వచ్చిపోయే వాహనదారులు పాదచారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు వెడల్పు పనులు పూర్తి చేసి ప్రమాదాలను నివారించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



## 100 రోజుల యాక్షన్‌ప్లాన్

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** జూన్ 2 నుండి సెప్టెంబర్ 9వ తేదీ వరకు సూర్యాపేట మున్సిపాలిటిలో 100 యాక్షన్ ప్లాన్ అమలు చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేపట్టడం జరుగుతందని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం అదేశాలు జారీ చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు కూడా భాగస్వాములై పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత




**ప్రజాపక్షం/మునగాల:** అక్రమంగా ఎనిమిది పశువులను మహీంద్రదోస్త్ వెహికల్‌లో తరలిస్తుండగా మునగాల పోలీసులు పట్టుకున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని మొద్దుల చెర్వు స్టేజీ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా కోదాడ వైపు వెళ్తున్న మహీంద్ర వెహికల్‌ను అనుమానంతో ఆపి చెక్ చేయగా అందులో 8 పశువులు రెండు మగవి ఆవులు, ఆరు ఆడ ఆవులు ఉండగ వాటిని పట్టుబడి చేసి మునగాల స్టేషన్‌కు తరలించారు. మునగాల వెటర్నరీ డాక్టర్ భాస్కర్‌తో చెక్ చేయించి ఆట్టి పశువులను జియాగూడకు తరలించినట్లు తెలిపారు. కోదాడకు చెందిన షేక్ ఖాజామొయినుద్దీన్, వాహన డ్రైవర్ అనిల్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బి.ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

## అంత్యోదయ కార్డులు ఇవ్వాలి: పచ్చిపాల

**ప్రజాపక్షం/మునగాల:** దివ్యాంగులకు అంత్యోదయ కార్డులు, గృహనిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం ఆదుకోవాలని బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దివ్యాంగులకు అంత్యోదయకార్డులు రాక చాల ఇబ్బందులు పడుతున్నారని, ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలని, దివ్యాంగుల చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, ప్రతి దివ్యాంగుడికి లక్ష రూపాయల రుణం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## చండూరు ఎంపిడిఒ కార్యాలయం తనిఖీ

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మండల పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాసరావు గురువారం తనిఖీ చేశారు. గత సంవత్సరంలో మండల పరిషత్‌కు వచ్చిన ఆదాయ వ్యయాల రికార్డుల తో పాటు ఎంపిడిఓ కార్యాలయంలోని అన్ని రికార్డులను క్షుణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బండారు యాదగిరి , ఎంపిఓ మాధవరెడ్డి, కార్యాలయ సూపరిండెంట్ నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి కృషి




**ప్రజాపక్షం/చింతపల్లి :** పార్టీలకతీతంగా, దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా శక్తివంచన లేకుండా కృషి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని సాయిసు మంగళి గార్డెన్‌లో గురువారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల ముఖాముఖి సమావేశంలో బాలునాయక్ పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను సోషల్‌మీడియా ద్వారా ప్రజలలోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత కార్యకర్తలదే అన్నారు. నిబద్ధత గల అర్హులైన కార్యకర్తలను ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దే బాధ్యత తనదేనని బాలునాయక్ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఇచ్చిన హామీలను ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందని, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాగభూషణం, మాజీ ఎంపిపి భవానిపవన్‌కుమార్, ఎరుకల వెంకటయ్యగౌడ్, గోవర్ధన్, హరినాయక్, నర్సిరెడ్డి, భాస్కర్, రవినాయక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ సమాన విద్యను అందించడంపై దృష్టి

**ప్రజాపక్షం/కోదాడ:** అంతరాలు లేని, నాణ్యమైన విద్యను అందరికి సమాన స్థాయిలో అందే విధంగా ప్రభుత్వం చర్యలు ఉండాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బడుగుల సైదులు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో 29న టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్య ద్వారానే విద్యార్థులు సంపూర్ణ వికాసం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందరికి సమాన స్థాయిలో అందించాలని, ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలలో మౌళిక వసతులు కల్పించడం, పర్యవేక్షణ, ఉపాధ్యాయుల నియామకం, బడులు ప్రారంభం నాటికి ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు చేపట్టడం, పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని, విద్యాభివృద్ధికి కావాల్సిన నిధులు సకాలంలో సమకూర్చాలని అన్నారు. అనంతరం టిపిటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. జెఆర్‌కె మూర్తి, పొనుగోటి కోటయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం భూములు వేలంపాట



**ప్రజాపక్షం/మునగాల:** మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామ పంచాయతీ శివారులో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంకు చెందిన 25 ఎకరాల భూముల వేలం పాటను గురువారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో దేవాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ వేలం పాటకు పర్యవేక్షకులుగా దేవాదాయశాఖ అధికారి తుమ్మల వెంకటచలపతి, దేవాలయ ఇవో సత్యనారాయణ లు హాజరయ్యారు. ఈ వేలం పాటలో 300 మందికి పైగా రైతులు కౌలువేలం పాటకు రాగా ఎనిమిది మంది డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొన్నారు. ఈ వేలంపాటలో దేవాలయానికి చెందిన 19 ఎకరాల మాగాణి భూమిని రావనబోయిన హుస్సేన్ దక్కించుకోగా, ఆరు ఎకరాల బాడువ భూమిని దాసరి సైదులు దక్కించుకున్నట్లు తెలిపారు. కాగా వీరు ఎకరానికి వానకాలం 12 బస్తాలు, (70 కేజీల చొప్పున) , యాసంగి 11 బస్తాల చొప్పున (70కేజీల ) తూకంతో ఇచ్చే ఖరారు అని తెలిపారు. ఈ వేలం పాటలో ముందస్తుగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి చైర్మన్ పొలిశెట్టి శ్రీనివాసరావు, డైరెక్టర్లు గోవిందరామారావు, ఇనుగుర్తి వీరచారి, గుడిపాటి వెంకటరమణ, తులసి, వట్టె సైదులు, ఆలయ ప్రధాన అర్చకులు కందాల శ్రీనివాసచార్యులు, గ్రామ పెద్దలు కాలే సామ్యేలు, గడ్డం చంద్రారెడ్డి, ఓరుగంటి రవి, వేనేపల్లి రమేష్‌బాబు, రణబోతు వీరారెడ్డి, నరాల వెంకటేశ్వరరావు, రణబోతు రామిరెడ్డి, కొర్ర మాలు, ఎస్‌కె రంజాన్, బోనాల కోటేష్, బోనాల శ్రీధర్, బొంతు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సంతోషంగా ఉండాలి



**ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్:** ప్రజలందరు సుఖ సంతోషాలతో, పాడి పంటలతో సంతోషంగా ఉండాలని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆరవ వార్డు దాసాయిగూడెంలో ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో బొడ్రాయి మూడవ వార్షికోత్సవం సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి రైతులు పండించే పంటలకు సహకరించాలని గ్రామ దేవతలైన బొడ్రాయి, ముత్యాలమ్మ వద్ద పూజలు నిర్వహించి ప్రజలను చల్లగా ఉండేలా చూడాలని కోరారు. అంతకు ముందు గ్రామస్తులు, మహిళలు బొడ్రాయి వద్ద జలబిందెలతో ప్రత్యేక పూజలు, ముత్యాలమ్మ దేవాలయం వద్ద హోమం, అభిషేకం, బోనాల సమర్పణ, జంతుబలి చేపట్టారు. డీజే సౌండ్‌తో గ్రామ మహిళలు బోనాలతో ర్యాలీ నిర్వహిస్తూ నృత్యాలు చేయగా వారిని ఉత్తేజపర్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, చినుముల శ్రీనివాసరెడ్డి, సైదిరెడ్డి, లక్ష్మ య్య, సైదులు, శ్రీశైలం, మీనయ్య, తిరుమలేష్, మల్లేష్, కరుణాకర్‌రెడ్డి, నాగుల వాసు, సాయి నేత పాల్గొన్నారు.



## యూరియా కొరత ఉండొద్దు

**ప్రజాపక్షం/మునగాల:** ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్నడంతో రైతులక ఎటువంటి ఇబ్బందులు కలగకుండా యూరియా ముందస్తుగా తెప్పించుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి బి.రాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఆయన సహకార సంఘాల సిఇవోలు, సిబ్బందితో కలిసి మాట్లాడారు. ఈ సీజన్‌కు యూరియా, ఇతర ఎరువులు కొరత లేకుండా మార్క్‌ఫైడ్‌కి నగదు జమజేసి ఎరువులు తెప్పించాలని, స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్‌లు ఈ పాస్ మేషిన్ ద్వారా యూరియా అమ్మాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గోదాములలో స్టాక్ చేసి రైతులకు అక్కడే పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఇవోలు బసవయ్య, శ్రీనివాసరావు, ప్రవీణ్, సుధాకర్, సిబ్బంది గణేష్, గోపి, యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు



**ప్రజాపక్షం/మునగాల:** రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలని మండల ప్రత్యేక అధికారి, జడ్పి సిఇవో శిరీష అన్నారు. గురువారం మండలంలోని పలు ఎరువుల దుకాణాలను పరిశీలించారు. రైతులు విత్తనాలు కొనేటప్పుడు ప్యాకెట్ కంపెనీ చూసుకొని కొనాలని అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలని, నకిలీ విత్తనాలు అమ్మితే ఎంతటి వారిపైకూడా చట్టరిత్య కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. విత్తనాలను ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు అమ్మకూడదని, లైసన్స్ కలిగిన డీలర్ల వద్ద నుండి బిల్ తీసుకుని మాత్రమే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. పక్క రాష్ట్రాల నుండి విత్తనాలు తీసుకోవద్దని, నకిలీ విత్తనాలు, లూజు విత్తనాలు అమ్మేవారిపట్ల తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్‌దయాల్, మండల వ్యవసాయశాఖ అధికారి బి.రాజు, డీలర్లు రాజేష్, చలసాని ప్రసాద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నియమ నిబద్ధత కలిగిన నాయకుడు గురవయ్య గౌడ్

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఎంతో నియమ నిబద్ధత కలిగిన నాయకుడు మాజీ కౌన్సిలర్ యరగాని గురవయ్య గౌడ్ అని ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని కౌండిన్య గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో జరిగిన గురవయ్య సంతాపసభలో యరగాని నాగన్న గౌడ్ పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి,వార్డు ప్రజలకు ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్,మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,బెల్లంకొండ గురవయ్య,మేళ్ళచెర్వు ముక్కంటి,చిట్యాల అమర్‌నాద్ రెడ్డి,వల్లపుదాసు కృష్ణ,ఎస్.కె సైదా,కుక్కడపు మహేష్,కోలపూడి యోహాన్,బంటు సైదులు,ఉద్దండు తదితరులు పాల్గొన్నారు.



## వాసవీ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** నార్కట్‌పల్లి వాసవి క్లబ్ నూతన కమిటీని క్లబ్ గవర్నర్ రాచకొండ విజయ లక్ష్మి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . గురువారం పట్టణంలో నిర్వహించిన వాసవి క్లబ్ ఎన్నికలలో పట్టణానికి చెందిన పల్లెర్ల ప్రవీణ్‌కుమార్‌ను వాసవి క్లబ్ అధ్యక్షుడుగా , సెక్రెటరీ గా మంచుకంటి సంతోష్, ట్రెజరర్ గా గర్రె వెంకన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత క్లబ్ కమిటీ సభ్యులను నూతన కమిటీ ఎన్నికకు సహకరించిన దేవరశెట్టి నారాయణ, బిళ్లకంటి శ్రీకాంత్ లకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ధన్యావాదములు తెలిపారు. ఈ కార్యక్రమములో వైస్ గవర్నర్స్ వీరెల్లి సతీష్, తాళ్లపల్లి రాము, నూనె కిషోర్, బండారు రమేష్ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు కుతుబుద్దీన్ అన్నారు. గురువారం ఆయన ఎంఈవో బాలుకు వినతిపత్రం అందచేసి మాట్లాడారు. పాఠశాలలు ప్రారంభం కానున్నందున ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులను నియమించాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు దోపిడిని నివారించాలని, ఫీజు వివరాలను పాఠశాలల్లో డిస్‌ప్లే చేయాలన్నారు. ప్రభుత్వ నిర్మించే ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను త్వరగా నిర్మించి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలన్నారు. కార్యక్రమంలో కీర్తి, అశోక్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దేవాలయ వార్షికోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ, చంద్రమౌళీశ్వర, అయ్యప్ప స్వామి దేవాలయం 20వ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటి వారు గురువారం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివార్లకు అభిషేకములు, అలంకరణలు చేసి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు ఊట్కూరి వేమన్‌రెడ్డి దంపతులు, బొడిగె శంకర్‌గౌడ్, బుచ్చిరెడ్డి, బూడిద వెంకటయ్య, బూడిద మల్లేష్, నూతనగంటి ఈశ్వర్, చందా ధనుంజయ, బుచ్చిరాములు, బొడ యాదగిరి, పరమేశ్, అండాలమ్మ, పురోహితులు పాల గణపతి శర్మ, పాల సదాశివశర్మ, దేరం జయప్రకాష్‌శర్మ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహాడ్):** రైతులు ఆధునిక వ్యవసాయ పద్దతులు పాటించి వరిలో ఎక్కువ దిగుబడి సాధించాలని భారతీయ వ్యవసాయ వరి పరిశోధన స్థానం ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్ బి.శ్రీదేవి అన్నారు. గురువారం మండలంలోని గాజుల మల్కాపురంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్‌లో భాగంగా రాబోయే వానాకాలం పంటల సాగు యాజమాన్య పద్దతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసార పరీక్షకి మట్టిని సేకరించే విధానం, వివిధ రకాల జీవన ఎరువుల వాడటం వల్ల ఉపయోగం, వాడకంలో రైతులకు కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. అధిక దిగుబడినిచ్చే విత్తన రకాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ, డ్రోన్ వినియోగం, వివిధ పంటలలో చీడపీడల యాజమాన్య పద్దతులు, సేంద్రియ వ్యవసాయం, సమర్ధ నీటి వనరుల ఉపయోగం, డ్రిప్ ఇరిగేషన్ వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గడ్డిపల్లి శాస్త్రవేత్త సిహెచ్ నరేష్, వ్యవసాయ అధికారి బి.అనిల్‌కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి కిరణ్, లక్ష్మి నారాయణ, ఆయిల్‌ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ నికిల్ రెడ్డి, తిరుమలరెడ్డి పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు, ఎరువులను విక్రయించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను విక్రయించాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని రైతువేదికలో ఎరువులు, డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎవరైనా నకిలి విత్తనాలు, పరుగుమందులు, ఎరువులను రైతులకు విక్రయిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. దుకాణాల ఎదుట ఎమ్మార్పీ ధరల పట్టికను ప్రదర్శించాలని, ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తే చట్టరిత్యా చర్యలు తప్పవన్నారు. రైతులు కొనగోలు చేసిన విత్తనాలు, ఎరువుల బిల్లులను భద్రపరుచుకోవాలని, పంట నష్టం జరిగితే సదరు కంపెనీ నుంచి నష్టపరిహారం అందించేందుకు వీలుంటుందన్నారు. ఈ వానాకాలం సీజన్‌లో జిల్లాలో 5,24,551 ఎకరాల్లో వరి, 5.47 లక్షల ఎకరాల్లో పత్తి సాగు, 3వేల ఎకరాల్లో కందులు సాగవుతాయని అన్నారు. ప్రస్తుతం వానాకాలం సీజన్‌కు ఎరువులు అందుబాటులో ఉంచామని, ఈ సీజన్ మొత్తానికి 1.44 లక్షల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స, 12వేల మెట్రిక్ టన్నుల సూపర్ అవసరం ఉంటుందన్నారు. రైతులు బయో మందులను వాడకుండా ఉంటే మంచిదన్నారు. రైతులు వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తల సూచనలను పాటించాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏడీఏ సైదానాయక్, ఏవోలు రుషేంద్రమణి, శివరామ్‌కుమార్, కిశోర్, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధికూలీల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి




**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** ఉపాధికూలీల వేతనాలు రాక వస్తులు ఎన్ని రోజులు ఉండాలని అంటూ సూర్యాపేట కలెక్టరేట్ ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నినాదాలతో సూర్యాపేట కలెక్టరేట్ దద్దరిల్లింది. గురువారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు తెలంగాణ వ్యవసాయ కార్మికశాఖ సంఘం ఆధ్వర్యంలో ఉపాధిహామీ కూలీలతో కలిసి ధర్నా నిర్వహించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపల్లి సైదులు మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ కూలీల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలని, ఉపాధి పనిని పట్టణ కూలీలకు పెట్టాలని, పని దినాలను 200 రోజులకు, రోజు కూలి 600 రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. బిజేపి అధికారంలోకి వచ్చాక దేశవ్యాప్తంగా నిధులను, పని దినాలను, కూలీల జాబ్‌కార్డులను పెద్ద ఎత్తున కోత విధించిందన్నారు. మరోపక్క ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్, జాబ్‌కార్డు లింక్ పేరుతో దేశంలో 7.6 లక్షల కోట్ల జాబ్‌కార్డులు తొలగించినట్ల, పార్లమెంట్‌లో గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ప్రకటించడం ఆందోళన కలిగిస్తుందన్నారు. రాష్ట్రప్రభుత్వం అధికారంలోకి రాగానే 150 రోజుల పని దినాలను రోజుకు 400 రూపాయలు కూలిని పట్టణ పేదలకు ఉపాధి పనిని కల్పిస్తామన్న హామీని అమలు చేయాలని కోరారు. సీనియర్ మేట్లుగా ఉన్న వారిని కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీలలో ఫీల్డ్ అసిస్టెంట్‌లేని దగ్గర ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఎవో సుదర్శన్‌రెడ్డికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జంపాల స్వరాజ్యం, సొంపంగు జానయ్య, అంజయ్య, షేక్ సైదాహుస్సేన్, ఆరె రామకృష్ణరెడ్డి పాల్గొన్నారు.



## డీలర్లు విత్తన చట్టాలకు లోబడి అమ్మకాలు జరపాలి

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** విత్తనాల డీలర్లు తప్పకుండా విత్తన చట్టాలకు లోబడి అమ్మకాలు జరపాలని వ్యవసాయ శాఖ జిల్లా తనిఖీ అధికారి, ఏడిఏ నీలిమ అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎరువులను పురుగుమందులను అందుబాటులో ఉంచాలని మండల వ్యవసాయ అధికారి డి.మల్లేష్ ఆదేశాలు మేరకు గురువారం భువనగిరి, బీబీనగర్‌లో ఉన్న పలు ఎరువుల విత్తనాల షాపులను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిషేధిత విత్తనాలను, ఎరువులు పురుగు మందులు విక్రయిస్తే విత్తన చట్టం ప్రకారం, ఎరువుల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. పచ్చి రొట్టె విత్తనాలైనా జీలుగా, జనుము ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం భువనగిరి నందు 50 క్వింటాల్లో జీలుగా, ఐదు క్వింటాల జనుము 50 శాతం సబ్సిడీ మీద పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. రైతులు తమ యొక్క ఆధార్, పట్టాదారి పాసుబుక్కు తీసుకొచ్చి సబ్సిడీ విత్తనాలను కొనుగోలు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ వ్యవసాయ అధికారి పద్మ పాల్గొన్నారు.

## రూ.లక్ష రుణమాఫీ అమలు చేయకుంటే రిలే నిరాహార దీక్షలు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన చేనేత కార్మికులకు లక్ష రూపాయల రుణ మాఫీ తక్షణమే అమలు చేయాలని లేదంటే రిలే నిరాహార దీక్షలకు పూనుకుంటామని కోరుతూ పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు కొంక లక్ష్మీనారాయణ యాదాద్రి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డికి గురువారం వినతి పత్రాన్ని సమర్పించారు. చేనేత కార్మికులకు లక్షలోపు రుణమాపి జీవో ఇచ్చారనీ ఇంతవరకు అమలు చేయలేదనీ. వచ్చే నెలలోపు అమలు చేయకుంటే పోచంపల్లిలో రిలే నిరాహార దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి 9న పద్మశాలి మహాసభల సందర్భంగా చేనేత కార్మికులకు 33 కోట్ల రూపాయల రుణమాఫీని ప్రకటించారు. ప్రకటించిన నెల రోజులకు జీవో ఇచ్చారు. రెండు లక్షలు ఉన్న వారికి కూడా లక్ష మాఫి చేస్తామని మాట ఇచ్చి విధి విధానాలు పత్రికా ముఖంగా తెలియజేశారు. కానీ జీవో ప్రకారం లక్షలోపు వారికి కూడా ఇంతవరకు మాఫి కాలేదనీ ఆవేదన వ్యక్తం చేశారు. కాగా కాదా ఇదే విషయంపై స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రధాన కార్యదర్శి మిర్యాల కృష్ణమూర్తి సంఘం నాయకులు ఆయన వెంట ఉన్నారు.

## అహల్యబాయి వీరత్వం జాతికి ఆదర్శం



**ప్రజాపక్షం/భూతాన్ పోచంపల్లి :** అహల్యబాయి వీరత్వం నేటి మహిళా లోకానికి స్ఫూర్తి ఆదర్శమని బిజెపి పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అహల్యభాయ్ త్రీ శతాబ్ది జన్మదిన వేడుకలు భూదాన్ పోచంపల్లి మండల రూరల్ ఆ పార్టీ అధ్యక్షులు డబ్బికార్ సాహిష్, మేకల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమలో ముఖ్య అతిథులుగా కన్వీనర్, ఉమా శంకర్ కో కన్వీనర్ మాధురి చంద్ర భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు పట్టణంలోని నేతన్నలను కలిసి అహల్యాబాయ్ వీరత్వాన్ని గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి అసెంబ్లీ ఇంచార్జ్ చిక్క కృష్ణ, చేనేత సెల్ జిల్లా కన్వీనర్ గంజి బసవలింగం, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి, బిజెపి మండల కార్యదర్శి గంగాదేవి విజయ్, లక్కాకుల మాధవి, గీతారెడ్డి, పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయానికి రూ. 30వేల టైల్స్ బహుకరణ

ప్రజాపక్షం/డిండి; డిండి మండలం ఖానాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని జ్యోత్యతండా హనుమాన్ ఆలయం జూన్ మొదటి వారంలో ప్రారంభ కానున్న నేపథ్యంలో హనుమాన్ దేవాలయంలో టైల్స్ ఏర్పాటు నిమిత్తం రూ. 30వేలను డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు ఆలయ నిర్వాహకులకు టైల్స్ బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు వెంకటేశ్వర్ రావు కు ధన్యవాదాలు తెలిపారు.

## కోతుల బెడద తీర్చుతాం



ప్రజాపక్షం/దేవరకొండ; దేవరకొండ పట్టణంలో కోతుల బెడద నుండి ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గురువారం దేవరకొండ మునిసిపాలిటి ఆధ్వర్యంలో నెల్లూరు నుండి కోతులను పట్టే వారిని తీసుకువచ్చి దాదాపు 67 కోతులను పట్టించినట్లు సానిటరీ ఇన్‌స్పెక్టర్ సురిగి శంకర్ తెలిపారు. పట్టణ ప్రజలు కోతుల బారినపడకుండా చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

## అంతిమ యాత్రలో ఎమ్మెల్యే కుంభం



ప్రజాపక్షం/వలిగొండ : వలిగొండ మండలం వెలువర్తి గ్రామానికి చెందిన మాజీ వైస్ యంపిపి బొద్దు సులోచన పార్థివ దేహానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవం

ప్రజాపక్షం/డిండి; బిఆర్ఎస్ నాయకులు, గోర్లకాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వడ్లకొండ జంగయ్యయాదవ్ జంగమ్మ దంపతుల కుమారులకు నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవం గురువారం డిండి మండలంలోని గోనబోయినపల్లి గేట్ వద్ద నున్న ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ జంగయ్య కుమారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రవీంద్రకుమార్, మండల నాయకులు జనార్ధన్‌రావు, వెంగల్‌రావు, లక్ష్మీ పతి, వెంకటయ్య, బిజెపి రాష్ట్ర నాయకులు నర్సింహారావు తదితరులు ఉన్నారు.



# నిర్దేశించిన విధంగానే ఇందిరమ్మ ఇండ్లు



ప్రజాపక్షం/మర్రిగూడ: ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగానే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.గురువారం ఆమె మర్రిగూడ మండలం, కొట్టాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. కాగా కొట్టాల గ్రామానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 55 ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 18 ఇండ్లకు సంబంధించి బేస్మెంట్లు పూర్తయ్యాయి. ఇందులో 10 మందికి బేస్మెంట్ ల బిల్లులు కూడా చెల్లింపులు చేసినట్లు గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ గృహ లబ్ధిదారు దివ్యాంగుడు మేదరి రాములతో మాట్లాడారు.10 సంవత్సరాల నుండి తాను గుడిసెలో ఉన్నానని ,ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు వచ్చిందని, ఇందిరమ్మ ఇల్లు రావడం పట్ల తనకు సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మర్రిగూడ మండల కేంద్రంలోని పాఠశాలలో భవిత కేంద్రాన్ని తనిఖీ చేశారు. భవిత కేంద్రంలో చేపట్టిన నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు .రైలింగ్, ర్యాంపు, టాయిలెట్స్, ఆక్టివిటీ రూమ్ అన్నింటిని పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. భవిత కేంద్రంలో అన్ని సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని, ముఖ్యంగా టాయిలెట్స్, ర్యాంపు, రైలింగ్ పకడ్బందీగా ఉండాలని చెప్పారు.గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, ఇన్చార్జ్ ఆర్డిఓ రమణారెడ్డి, ఎంపీడీఓ జి.మునయ్య, తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు,ఎంపీవో రవికుమార్,ఆర్ఐ లు, కొట్టాల గ్రామ సెక్రటరీ, మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్య, లెంకలపల్లి ఎంపీటీసీ ఎర్పుల శ్రీశైలం, నందికొండ లింగారెడ్డి,గ్రామప్రజలు తదితరులు ఉన్నారు.

# సిఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

ప్రజాపక్షం/ యాదాద్రి : జూన్ 6వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యాదాద్రి భువనగిరి జిల్లాలో వివిధ అభివృద్ధి, సంక్షేమ పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేస్తున్న సందర్భంగా అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మినీ మీటింగ్ హాల్లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీస్, రెవెన్యూ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ట్రాన్స్ పోర్ట్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, పంచాయితీ, ఎక్సైజ్, వైద్య శాఖ, మిషన్ భగీరథ, ట్రాన్స్ కో, డిపిఆర్ఓ, సివిల్ సప్లై, వ్యవసాయ శాఖ, ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పై సమీక్షించారు. వివిధ శాఖల అధికారులు సంపూర్ణ సమన్వయంతో పని చేయాలని, పకడ్బందీగా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ శోభారాణి, డిఆర్డిఓ నాగిరెడ్డి, ఎస్సీ ఇరిగేషన్ శ్రీనివాస్, పంచాయతీరాజ్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఒకరి నేత్రదానం నలుగురికి కంటి చూపు



ప్రజా పక్షం/ నల్లగొండ టౌన్ : నేత్రదానం ద్వారా సేకరించిన "కార్నియా" అను కంటి పొరలను ఇద్దరి నుండి నలుగురికి అమర్చి కంటిచూపును ప్రసాదించవచ్చుఅని లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ మేనేజర్ డాక్టర్ పుల్లారావు తెలిపారు.పట్టణం లోని శాంతి నగర్ ప్రాంతానికి చెందిన తౌడోజు వెంకటాచారి ప్రమాదవశాత్తు బుధవారం మరణం పొందారు. మృతుని భార్య పారిజాత,కుమార్తెలు పావని, తేజా రాణి లను సంప్రదించగా మరణానంతర నేత్రదానం గూర్చి అంగీకరించడంతో గురువారం టెక్నీషియన్ బచ్చలకూర జానీ నేత్రదాన సేకరణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ, కుటుంబమంతా తీవ్రమైన దుఃఖంలో ఉండి, ఎంతో మానసిక క్షోభ అనుభవిస్తున్న సమయంలో కూడా నేత్రదానం చేయుట ఎంతో గొప్ప విషయం అని, మరణానంతరం 6 నుండి 8 గంటల లోగా నేత్రదానం చేయించవలెనని, ఒకవేళ పార్థివ దేహాన్ని ఫ్రీజర్ బాక్స్ లో ఉంచినట్లయితే 15 గంటల వరకు నేత్రదానం చేయించవచ్చని సూచించారు , ఈ నేత్రదానం ద్వారా సేకరించిన "కార్నియా" అను కంటి పొరలను ఇద్దరి నుండి నలుగురికి అమర్చి కంటిచూపు ను ప్రసాదించవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలోలయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అడ్వకేట్ కేవీ ప్రసాద్,ఐ డొనేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరనాథ్, సభ్యులు డాక్టర్ ప్రనూష, డాక్టర్ నితిషా, ఏచూరి శైలజ, ఐఎంఏఅధ్యక్షులు డాక్టర్ దామెర యాదయ్య, కార్యదర్శిడాక్టర్ కొనకంచి విజయకుమార్, కోశాధికారి డాక్టర్ ఎం. ప్రవీణ్, నరాల రాము, లయన్ వేముల సాయికుమార్ తదితరులు ఉన్నారు.



## 3నెలల బియ్యం సరఫరాకు సన్నద్ధం

ప్రజాపక్షం/అడ్డగూడూరు : కేంద్రం ప్రభుత్వం ఆదేశాలు మేరకు రాష్ట్ర ప్రభుత్వం మూడునెలల బియ్యం జూన్ ఒకటో తారీకు నుండి పంపిణీ చేయడానికి గ్రామాల్లో సన్న బియ్యం దిగుమతి చేస్తుంది. ఒకటే సారీ జూన్, జూలై, ఆగస్టు,మూడు నెలల బియ్యాన్ని పంపిణీ చేయాలని కేంద్రం నిర్ణయంతో భారీ వర్షాల కారణంగా వరదల విపత్తులు వస్తాయా, కరోణ వ్యాప్తి చెందుతుందా, యుద్ధం వస్తుందా అని గ్రామాల్లో ప్రజలు చర్చించుకుంటున్నారు. కొన్ని గ్రామాల్లో బియ్యం నిల్వలను చేయడానికి వసతులు లేకపోవడంతో కొన్ని తెప్పించి అయిపోతుంటే తెప్పించే ప్రయత్నం చేస్తున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



ప్రజాపక్షం/ తిరుమలగిరి సాగర్: మండల కేంద్రానికి చెందిన ఆటో ఓనర్ సింగారపు వెంకటేశ్వర్లు తండ్రి లక్ష్మయ్య నిన్న రాత్రి గుండెపోటుతో మృతిచెందగా విషయం తెలుసుకున్న సామాజిక సేవకుడు పగడాల సైదులు యాదవ్ వారి కుటుంబాన్ని పరామర్శించి భార్య నాగలక్ష్మి , పిల్లలు యశ్వంత్ , యశస్విని లను ఓదార్చి వెంకటేశ్వర్లు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం గురువారం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో చింతమల్ల శ్రీనివాస్, మునగాల శ్రీను, చిన్నబోయిన రాము, శ్రీను మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన బాబా అష్టాదశమ వార్షికోత్సవాలు



ప్రజాపక్షం/చింతపల్లి : మండల కేంద్రంలో కొలువైన శ్రీసాయిసన్నిధి అష్టాదశమ వార్షికోత్సవాలు ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ ఆధ్వర్యంలో మూడు రోజులుగా భక్తిశ్రద్ధలతో, కన్నుల పండవగా కొనసాగి గురువారం రోజున ముగిసాయి. గురువారం ఉదయం మహా పూర్ణాహుతి, గో వృషభ కాళ్యాణం, తెలంగాణ తిరుమల శ్రీ స్వర్ణ గిరి వెంకటేశ్వరస్వామి దివ్య కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగాయి. సాయింత్రం సాయినాథుని పల్లకి సేవ అంగరంగవైభవోపేతంగా జరిగినట్లు ధనుంజయ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరక్ష మహదేవ్ గాడిల్కర్, స్వర్ణగిరి వ్యవస్థాపక చైర్మన్ విజలక్ష్మీ రామారావు, కుంభం శ్రీనివాస్‌రెడ్డి, తడకమళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు



ప్రజాపక్షం/ఎర్రవల్లి: జిల్లా టాస్క్ ఫోర్స్ మెంబర్లు అయినటువంటి రవి కుమార్ సి ఐ వ్యవసాయ అధికారి నాగేశ్వర రావు ఎర్రవల్లి చౌరస్తా నందు శాంతి సీడ్స్ అన్నదాత ట్రేడర్ దుకాణాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. తనిఖీ లో భాగంగా విత్తనాలకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్లు బిల్లులు పరిశీలించడం జరిగింది. వీరి వెంట మండల వ్యవసాయ అధికారి రవి కుమార్ ఎస్సై వెంకటేశ్ పాల్గొన్నారు.

# మధిర నియోజకవర్గాన్ని తెలంగాణకు ఆదర్శంగా తీర్చిదిద్దుతా



**- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సిఎం భట్టి**



**ప్రజాపక్షం/ బోనకల్ :** మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ తెలంగాణకు ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. గురువారం బోనకల్ మండలంలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. బోనకల్ మండలంలోని చిన్నబీరవల్లి, గార్లపాడు, బోనకల్ గ్రామాల్లో రూ.9.49కోట్లతో బిటి రోడ్డు మరమ్మతులు, బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం బోనకల్ మండలం గార్లపాడు గ్రామం నుంచి వయా రామపురం మీదుగా నాగలువంచ గ్రామం వరకు రూ.2.23కోట్ల బిటి రోడ్డు మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. ఆతర్వాత బోనకల్ మండలం చిన్నబీవరల్లి గ్రామం నుంచి నారాయణపురం గ్రామం వరకు రూ.4.50కోట్లతో బిటి రోడ్డు మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం బోనకల్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ డైరీ నుంచి రావినూతల గ్రామం వరకు రూ.2.76కోట్లతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రోడ్ల నిర్మాణానికి సంబంధించిన అంశాలను అధికారులతో చర్చించి మ్యాప్లను పరిశీలించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ మధిర నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయమని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా బోనకల్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయటం జరిగిందని తెలిపారు. మునుముందు కూడా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ముందుగా ఉపముఖ్యమంత్రి భట్టికి మహిళలు మంగళహారుతలతో ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,అధికారులుపాల్గొన్నారు.

# వ్యాక్సిన్లపై అపోహలు తొలగించాలి

**డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ బి. కళావతిబాయి**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** వ్యాక్సిన్లపై ఉన్న అపోహలను తొలగించి వాటి ఉపయోగాల గురించి తల్లిదండ్రులకు వివరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతిబాయి తెలిపారు. వ్యాక్సిన్ల వల్ల ఎనిమిది రకాలైన ప్రాణాంతకమైన వ్యాధుల నుంచి పిల్లలను రక్షించవచ్చునని తెలిపాలన్నారు. గురువారం భక్తరామదాసు కళాక్షేత్రంలో మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలకు రోటో వైరస్, ఇతర వ్యాక్సిన్లపై రీ ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళావతి బాయి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 97 శాతం వ్యాక్సిన్లను గుర్తించిన చిన్నారులకు అందించామని వాటిని 100 శాతం పూర్తి చేయాలన్నారు. వ్యాక్సిన్ల గురించి ఏఎన్‌ఎంలు, సూపర్‌వైజర్లు పిల్లల తల్లిదండ్రులకు వివరించాలని వ్యాక్సిన్ల వల్ల ఎనిమిది రకాలైన ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షించవచ్చునని తెలపాలన్నారు. వ్యాక్సిన్ వేసిన రోజున కొందరి పిల్లలకు అబ్సెస్ అవుతుందని కొద్దిగా జ్వరం కూడా వస్తుందని అలాంటప్పుడు భయపడవద్దని తగు జాగ్రత్తలు చెప్పాలన్నారు. చల్లటి నీటిలో ముంచిన గుడ్డను అబ్సెస్ అయిన వద్ద అద్దాలని పారాసెటమాల్ సిరప్‌ను దగ్గర ఉంచుకోవాలని ఆమె తెలిపారు. వ్యాక్సిన్ల పట్ల ఇంకా కొందరిలో అపోహలు ఉన్నాయని వాటిని దూరం చేయాలన్నారు. డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది ఇమ్యూనైజేషన్ షెడ్యూల్ పట్టికను జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలన్నారు. వ్యాక్సిన్స్, డోసుల గురించి పూర్తి వివరాలు తెలిసి ఉండాలన్నారు. చిన్నపిల్లలకు మాతా శిశు సంరక్షణ కార్డులో వివరాలు నమోదు చేయాలని వ్యాక్సిన్ డ్యూడేట్‌ను కూడా తప్పక రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ చందు నాయక్, డబ్ల్యూహెచ్‌వో రాష్ట్ర శిక్షకులు డాక్టర్ మురహరి రోటో వైరస్ వ్యాక్సిన్ గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రామారావు, డెమో సుబ్రహ్మణ్యం, డిపిహెచ్‌ఎన్‌వో శేషురత్నం, డివిఎల్‌ఎం రమణ, మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ కుదింపు ఎవరి కోసం...?



**-60 నుంచి 26 అడుగులకు కుదింపు..**
**-రోడ్డు వెడల్పు కోసం గతంలో అఖిలపక్షం ఆందోళన**



(ఫైల్)



(ఫైల్)

**ప్రజాపక్షం/వైరా:** ఖమ్మం జిల్లా పర్యాటక కేంద్రాల్లో వైరా రిజర్వాయర్ అంటే ప్రతిఒక్కరికి ఎంతో ఆహ్లాదకరంగా ఉండే వాతావరణమని పెద్ద ఎత్తున వైరా పర్యాటక కేంద్రానికి వస్తూ ఉంటారు. అలాంటి పర్యాటక కేంద్రానికి గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో రోడ్డు నిర్మాణంలో వెడల్పు తగ్గిస్తే అప్పట్లో తెలుగుదేశం , సిపిఐ, సిపిఐ ఎంఎల్, కాంగ్రేస్ పార్టీలు పెద్ద ఎత్తున అఖిలపక్షం పేరుతో ఆందోళన చేసి రాస్తారోకోలు కూడా చేశారు. దాంతో ఆగకుండా అప్పటి కలెక్టర్ పి.గౌతమ్‌ని కూడా కలిసి నివేదిక అందించారు. తర్వాత కలెక్టర్ తహశీల్దార్‌ను ఆదేశించి అప్పటి కమీసనర్ పితాని వెంకటేశ్వర్లు రోడ్డు వెడల్పుపై వివరణ కావాలని అడగడం జరిగింది. దాంతో రోడ్డు నిర్మాణ పనులు ఆగిపోయాయి. తర్వాత జరిగిన శాసనసభ ఎన్నికల నేపద్యంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు మరల ఆ రోడ్డు విషయంలో పాత తంతే ప్రారంభమైందని చెప్పవచ్చు. ఎందుకంటే 60 అడుగుల రోడ్డును 26 అడుగులుగా కుదించారు. ఎవరి కోసం కుదించారు. భావితరాలకు ఇచ్చే భరోసా ఇదేనా పర్యాటక కేంద్రంగా పేరుగాంచిన వైరా రిజర్వాయర్‌కి వెళ్లే దారి ఇంత చిన్నగా చేస్తారా అనేది ఇప్పుడు ప్రతిఒక్కరి ప్రశ్న. కోటి రూపాయల నిధులతో 280 మీటర్ల పొడవున రోడ్డు నిర్మాణానికి ఏర్పాట్లు చేశారు. అయితే ఇక్కడ ఏం జరిగిందో కాఇ గతంలో ఉన్న ప్రొసీజర్ పూర్తిగా మార్చేశారు. ఇదే రోడ్డు నిర్మాణం కోసం అఖిలపక్షంలో కాంగ్రేస్ నేతలు కూడా పోరాటం చేశారు. రోడ్డు 13 అడుగులు, 13 అడుగులు వెడల్పు పెట్టి మధ్యలో ఒకటిన్నర అడుగు డివెండర్ ఏర్పాట్లకు ముగ్గులు పోశారు. ఇది పర్యాటక కేంద్రానికి ఎంతో ముఖ్యమైన రోడ్డు ఈ రోడ్డుపై నిర్లక్ష్యం చేయడం తగ్గదు అని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ఈ రోడ్డు పెద్ద ఎత్తున ఆక్రమణకు గురైందని ఆరోపణలు లేకపోలేదు. భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 60 అడుగుల రోడ్డు నిర్మాణం చేపడితే వైరా టూరిజంకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రోడ్లు ప్రశాంతంగా దేవేంబర్ లైట్లతో కనిపిస్తాయి. ఇప్పికైనా అధికారులు ఒకసారి దీనిపై ఆలోచించుకొని నిర్ణయం తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలంలోని కొండాపురానికి చెందిన 29మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టాలను గురువారం పంపిణీ చేశారు. తొలుత పట్టాలను అందకున్న మహిళ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి క్షిరాభిషేకం చేశారు. అలాగే మహిళలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు దండ్యాల వెంకటేశ్వర్లు, నాగండ్ల శ్రీనివాస్ స్వీట్స్ తినిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఉదర మహేష్, కొర్ని వెంకట్‌నారాయణ, ఉదర భాస్కర్, దొంతగాని సత్యం, దాసరి వీరభద్రం, జమ్మి వీరబాబు, గండి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



**ప్రజాపక్షం/ బోనకల్ :** మహిళలు ఆరోగ్యంపై సంపూర్ణంగా అవగాహన కలిగి ఉండి శ్రద్ధ చూపాలని ఎఫర్ట్ సంస్థ ఆర్గనైజర్ కరుణ పేర్కొన్నారు. గురువారం మండలంలోని రామపురం గ్రామంలో ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో మహిళల జీవన శైలి, ఆరోగ్య పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు వారి జీవన విధానంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. మహిళలు తీసుకోవాల్సిన పోషకాహారం, పాటించాల్సిన పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూక్తిని పాటిస్తూ ప్రతిఒక్క మహిళ తన ఆరోగ్య సంరక్షణకు కృషి చేస్తూ కుటంబాన్ని సంరక్షించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నరేష్, ఆశ కార్యకర్త రేణుక, అంగన్వాడీ టీచర్ నాగమణి, విఓ ఉమ, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా సంఘ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికలు



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** అశ్వారావుపేట మున్సిపాల్టీలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కమీషనర్ కె.సుజాత తెలిపారు. గురువారం స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జూన్ 2 నుండి వందరోజుల ప్రత్యేక ప్రణాళికలు చేపట్టనున్నట్లు తెలిపారు. వచ్చేది వర్షాకాలం కావటంతో అందుకు సీజనల్ వ్యాధుల నివారణ, అభివృద్ధి పనులు తదితర అంశాలపై ప్రణాళికలు ముందస్తుగా సిద్ధం చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా పచ్చదనం, పరిశుభ్రత, రోడ్ల మరమ్మతులు, మహళా సంఘాల ఏర్పాటు, తడి పొడి చెత్త సేకరణ, కాలువల్లో పూడికతీత వంటి అంశాలతో పాటు శిథిలమైన భవనాలు, బావులు గుర్తించి వాటిని నిర్వీర్యం చేయటం తదితర అంశాలపై దృష్టి సారించినట్లు తెలిపారు. అంతేకాకుండా ఘన వ్యర్థాలపై ప్రచారం, తాగునీటి కనెక్షన్లు, నూతన భవనాల ఇంటి కొలతలు, గృహాల అనుమతులు, రహదారులపై గుంతల పూడ్చటం వంటి పనులు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఈ వంద రోజుల ప్రణాళిక కార్యక్రమానికి ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, యువకులు పాల్గొని మున్సిపాల్టీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/వైరా:** జూన్2న జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని ఆ వేడుకల్లో ప్రతిఒక్కరూ పాల్గొనాలని వైరా మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు అన్నారు. గురువారం కమీషనర్ చింతా వేణు మున్సిపాల్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్2 నుంచి సెప్టెంబర్9 వరకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు. కాల్వల పూడికతీత, రోడ్లను శుభ్రపరచడం, మొక్కలను నాటుటూ, అంటువ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర అవతరణ వేడుకలు ఒక పండుగలా నిర్వహించాలని దానికి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మూర్తి, వెంకట్రావు, పలు మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

# డివైఎఫ్‌ఐ యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/వైరా:** డివైఎఫ్‌ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా జరగబోయే యువ చైతన్య సైకిల్‌యాత్రను జయప్రదం చేయాలని డివైఎఫ్‌ఐ వైరా పట్టణ కార్యదర్శి నాగుల్‌పాషా అన్నారు. గురువారం వైరా పట్టణ ప్రచారంలో భాగంగా స్థానిక బోడేపూడి భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో నాగుల్‌పాషా మాట్లాడుతూ చెడు వ్యసనాలు వద్దు పోరాటాలే ముద్దు అనే నినాదంతో మే30వ తేదీన ఎర్రుపాలెం మండలం జమలాపురంలో డివైఎఫ్‌ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా యువ చైతన్య సైకిల్ యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. డివైఎఫ్‌ఐ యాత్ర బృందం జూన్8వ తారీఖు వైరా పట్టణంలోకి వస్తుందని, వైరా మండలంలో ఉన్న యువతి, యువకులు అధిక సంఖ్యలో పాల్గొనియువత చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని కోరారు.

# మహిళా మార్ట్‌ను లాభాల బాటలో నడపాలి

**-వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలి**
**-మార్ట్‌ను సందర్శించిన ఉమ్మడి ఖమ్మంజిల్లా కలెక్టర్లు**





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం మహిళా మార్ట్ ప్రత్యేకత చాటే విధంగా మార్ట్ నిర్వహణకు మహిళా సంఘాలు బాధ్యత వహించాలని లాభాల బాటలో నడిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం వైరా రోడ్డు నంద నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా మార్ట్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, కొత్తగూడెం జిల్లా ఎస్‌పి రోహిత్ రాజ్, ఖమ్మంజిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రం సింగ్‌తో కలిసి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. మహిళా మార్ట్ ఏర్పాటుకు దోహదపడిన పలు అంశాలు, మార్ట్ యొక్క ఉద్దేశం, విక్రయించే ఉత్పత్తులు, ఖమ్మం బ్రాండింగ్ విలువ పెంచేందుకు తీసుకున్న చర్యల వంటి పలు అంశాలను వారికి జిల్లా కలెక్టర్ వివరించారు. మార్ట్‌లో ఏర్పాటు చేసిన వస్తువులను, ఉత్పత్తులను పరిశీలించి తృణ ధాన్యాలు, పప్పులను మహిళలు ప్యాకింగ్ చేసే విధానాన్ని ఆసక్తిగా వారు తిలకించారు. దూప్‌స్టిక్, అగరుబత్తీలు వేటితో తయారు చేశారని మహిళలను అడిగి తెలుసుకున్నారు. పలు ఉత్పత్తులను కలెక్టర్లు, సిపి, ఎస్‌పి, డిఎఫ్‌వో లు కొనుగోలు చేశారు. మార్ట్ బాగుందని కితాబునిస్తూ వ్యాపార అనుకూలతకు మహిళా నిర్వాహకులకు పలు సూచనలు అందించారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళలు అనేక రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించే వేదికగా మహిళా మార్ట్‌ను ఏర్పాటు చేశామన్నారు. సమీకృత మార్కెట్‌లో కూడా ఓ స్టాల్‌ను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వీటితో పాటు ఆన్‌లైన్‌లో కూడా మహిళా ఉత్పత్తులను విక్రయించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ మహిళా ఉత్పత్తుల విక్రయానికి మంచి కేంద్రాన్ని మార్ట్ రూపంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ మార్ట్‌లో మహిళల ఉత్పత్తులను పెద్ద మొత్తంలో ఏర్పాటు చేయాలని డిఆర్‌డిఏ అధికారులకు సూచించారు. అటవీ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు మార్ట్‌లో అవకాశం కల్పించాలని వాటి ద్వారా మహిళలకు మరింత లాభం చేకూరేందుకు వీలుంటుందన్నారు. అనంతరం మహిళా మార్ట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టీ స్టాల్‌ను ఉన్నతాధికారులు సందర్శించి అక్కడ టీ సేవించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో సన్యాసయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామయ్యను దర్శించుకున్న సీతక్క



**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచల శ్రీసీతారామ చంద్ర స్వామివారి ఆలయాన్ని పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ,శిశు దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహిళ శిశు సంక్షేమశాఖా ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్‌తో కలిసి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు ఆలయ మర్యాదల ప్రకారం ఇఒ రమాదేవి ఘనస్వాగతం పలికారు. గర్భగుడిలోని స్వామిని దర్శించుకున్న మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీ తాయారమ్మ, శ్రీ అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ విశిష్టతను అర్చకులు వివరించారు. పాలువాకప్పి సన్మానించి ఆలయం తరుపున స్వామివారి ప్రతిమను బహుకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట భద్రాచలం ఎంఎల్ఏ డా.తెల్లం వెంకట్రావుతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులున్నారు.

# టాయిలెట్స్ కడిగితే తప్పేంటి అనడం బాధాకరం

**-వర్షిణిని విధుల నుంచి బహిష్కరించాలి**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** టాయిలెట్స్ కడిగితే తప్పేంటి అంటూ గురుకుల విద్యార్థుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన అలుగు వర్షిణిని విధుల నుంచి బహిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఏఐఎస్ఎఫ్ ఖమ్మంజిల్లా సమితి ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ గురుకులాల్లో చదివే విద్యార్థులతో పనులు చేయించుకుంటాం, వాళ్లు వాడే టాయిలెట్లను వారే కడుక్కుంటే తప్పేంటి అనడం బాధాకరమన్నారు. విద్యార్థులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు. గురుకులాల్లో చదివే విద్యార్థులు ఆర్థిక స్థోమత లేని దళిత విద్యార్థులు కావడంతోనే ఆమె చులకనగా మాట్లాడారని ఇది రాజ్యాంగ విలువలను దిగజార్చడమేనన్నారు. తల్లిదండ్రులు అడిగితే విద్యార్థుల ముందే షోకాజ్ నోటీసులు ఇవ్వమని చెప్పడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. విద్యార్థులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సోషల్ వెల్ఫేర్ గురుకుల కార్యదర్శి అలుగు వర్షిణిని తక్షణమే విధుల నుంచి బహిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# విద్యార్థులు లేరనే సాకుతో గురుకులాల మూసివేత తగదు

**-వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో**
**ఉప ముఖ్యమంత్రి భట్టికి వినతి**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రాష్ట్ర వ్యాప్తంగా 12 ఎస్సి గురుకులాల్లో జూనియర్ కాలేజీల మూసివేత నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని విద్యార్థి సంఘాల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. గురువారం సమీకృత కలెక్టరేట్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్‌జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుందు ప్రవీణ్, జార్జ్‌రెడ్డి పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు మందా సురేష్‌లు మాట్లాడుతూ పేద విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ పరిధిలోని 12 గురుకులాల్లో ఇంటర్మీడియట్ కళాశాలలను ఎత్తివేయాలనే నిర్ణయాన్ని తక్షణమే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో కూసుమంచి బాలికలు, సత్తుపల్లి బాలురు, భద్రాచలం బాలికల ఇంటర్మీడియట్ కళాశాలల్లో విద్యార్థులు లేరనే సాకుతో మూసివేత నిర్ణయం తగదన్నారు. కార్పొరేట్, ప్రైవేటు కళాశాలలు లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని ఇంటర్ చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులు గురుకులాలు ఎంతో ఆసరాగా నిలిచాయన్నారు. గురుకుల కళాశాలలను ఎత్తివేయడం పేద విద్యార్థులను విద్యకు దూరం చేయడమేనన్నారు. తక్షణమే ఎత్తివేత నిర్ణయాన్ని విరమించుకోవాలని లేనిపక్షంలో వామపక్ష విద్యార్థి సంఘాలతో పాటు కలిసి వచ్చే సంఘాలను కలుపుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు గోపీత్రినాథ్, ఉదయ్, విజయ్, అజయ్, ప్రతాప్, రాకేష్ తదితరులు ఉన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మధిర సీనియర్ సివిల్ జడ్జి ఎన్.ప్రశాంతి సూచించారు. యువత బంగారు భవిష్యత్ కోసం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య సైకిల్‌యాత్రను గురువారం జమలాపురం గ్రామంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా తాము అనుకున్న లక్ష్యాలను సాధించి ఉన్నత స్థితికి ఎదగాలన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్‌రావు మాట్లాడుతూ యువత చెడు వ్యాసనాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, యువత బంగారు భవిష్యత్‌తకు బాటలు వేసుకోవాలనే ధ్యేయంతో యువ చైతన్య సైకిల్‌యాత్రను ప్రారంభించినట్లు తెలిపారు. మొదటి రోజు జమలాపురంలో ప్రారంభమై బంజర, కండ్రిక, తెల్లపాలెం, ఎర్రుపాలెం, మీనవోలు గ్రామాల నుండి జిల్లా వ్యాప్తంగా సైకిల్‌యాత్ర సాగుతుందని, ఈ యాత్రలో పెద్ద ఎత్తున యువకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం తహశీల్దార్ మన్నే ఉషాశారద, మధిర సిఐ డి.మధు, మండల వైద్యాధికారి ప్రశాంత్, ఎక్సైజ్ సిఐ జె.రామ్మూర్తి, మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షులు బోజడ్ల పుల్లారావు, ఎంఇఓ మురళీమోహన్‌రావు, స్థానిక ఎస్సై ఆర్.రమేష్ తతదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

**ప్రజాపక్షం/గుండాల :** ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న క్రమంలో మండలంలోని వ్యాపారులు నకిలీ విత్తనాలు పరుగుమందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పిఓ వెంకటరమణ, సిఐ రవీందర్‌లు అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఎరువులు, పురుగుమందు షాపులను తనిఖీ చేశారు. స్టాక్ రికార్డులను రిజిష్టర్లను, ధరల పట్టికలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు రైతులకు విక్రయించి మోసాలకు పాల్పడరాదని, అవుట్‌డేటెడ్ స్టాక్ విక్రయించరాదని చెప్పారు. రైతులు ఎరువులు, విత్తనాలు, పు రుగుమందులకు సంబంధించి బిల్లులు తీసుకోవాలని, నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకుని సాగు చేసుకోవాలని,వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు పాటించాలని అన్నారు. బయటి నుండి నకిలీ విత్తనాలు తీసుకొచ్చిన వారి సమాచారాన్ని తమకు అందించాలని తెలిపారు. తనిఖీల్లో ఎక్సై సైదా ఫరూఫ్, ఏఓలు,ఏఇఓలు,లెనిన్,బాలరాజు పాల్గొన్నారు.


# ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి తుమ్మల



**ప్రజాపక్షం/దమ్మపేట:** దమ్మపేట మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ మొదట విగ్రహదాత గడ్డిపాటి సత్యం ని కొనియాడారు ఎన్టీఆర్ గొప్పతనాన్ని, తెలుగు ప్రజలకు ఆయన చేసిన సేవలను, సినీ, రాజకీయ రంగాలలో ఆయన సాధించిన గొప్ప విజయాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఇంత భారీగా ప్రజలు తరలి వచ్చారంటే అన్నగారి పట్ల ప్రజలకు ఎంత ప్రేమ ఉందో అర్థమవుతోంది అన్నారు. ఆయన స్వర్గస్థులై 30 ఏళ్లవుతున్నా.. ఆయన పట్ల ప్రజలకు అదే అభిమానం, ఎన్టీఆర్‌లాంటి నాయకులు మరొకరిని ఊహించలేం అన్నారు. ఎన్నేళ్లయినా ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండిపోతారన్నారు. ప్రజా సంక్షేమం కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చి రాజకీయానికి సరికొత్త అర్థం చెప్పారన్నారు. వాటిని ఇప్పటికీ పాలకులు అనుసరించడం ఎన్టీఆర్ దార్శనికతకు నిదర్శనం అన్నారు. ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా జరిపిన టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కట్ట స్వామి దొర మాట్లాడుతూ సినీరంగంలో చరిత్ర సృష్టించిన ఎన్టీఆర్, తెలుగు రాజకీయాలను కొత్త మలుపు తిప్పారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, టిడిపి సీనియర్ నాయకులు, ఎన్టీఆర్ విగ్రహ దాత గడ్డిపాటి సత్యం, దమ్మపేట మండల టిడిపి వలి పాషా, టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ కట్రమ్ స్వామి దొర, ఎన్టీఆర్ అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రాజకీయాలకు అతీతంగా అని పార్టీల కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# 45 రోజుల లోపు ఇంటి నిర్మాణం చేపట్టాలి

**-మున్సిపల్ కమిషనర్ నరసింహ, గృహ నిర్మాణ శాఖ ఏఈ పవన్**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రం అందిన 45 రోజుల లోపు ఇంటి నిర్మాణం మొదలు పెట్టాలని స్పష్టం చేశారు మున్సిపల్ కమిషనర్ నరసింహ, గృహ నిర్మాణ శాఖ ఏఈ పవన్ లు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కే నరసింహ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రం అందిన 45 రోజులలోపు ఇంటి నిర్మాణం మొదలు పెట్టాలని, బేస్మెంట్ స్థాయికి రూ.లక్ష , గోడల నిర్మాణానికి రూ.లక్ష , స్లాబ్ పూర్తయ్యాక రూ.2 లక్షలు, ఇంటి నిర్మాణం పూర్తయ్యాక రూ.లక్ష చొప్పున మొత్తం ఐదు విడతలలో రూ.5 లక్షలు నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలో జమ చేయబడతాయన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 400 నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి కొలత ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ పవన్, మున్సిపల్ మేనేజర్ మైసూర్ శ్రీనివాస్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.